క్లుప్తంగా

నేడు గిరిజన సదస్సు: హాజరుకానున్న మంత్రి

జడ్చర్ల టౌన్: మండలంలోని మాచారం సమీపంలో సోమవారం నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ గిరిజన సదస్సు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకుడు శంకర్‌నాయక్ తెలియజేశారు. ఆదివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను వెల్లడించారు. మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు. నాయకులు శ్రీను, వెంకటేశ్, రాజేష్, దశరథ్, రవి, శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవాబుపేట: రుద్రారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన యువత

మిడ్జిల్: నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ యువజన సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువత భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ సుదర్శన్, నాయకులు బాలు, బంగారు, పాండు, తిరుపతి, భీంరాజ్, నవీన్, రమేష్ ఉన్నారు.

17న విశ్వకర్మ జయంతి

జడ్చర్ల టౌన్: పట్టణ శివారులోని కల్వకుర్తి రోడ్‌లో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వద్ద ఈనెల 17న విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని వేడుకలు నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ పంచదాయుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి అమర్‌నాథ్ ఆదివారం తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా పందిరి, అభిషేకం, సుప్రభాతం, నాథస్వర వాయిద్యం, హోమగుండాల నిర్మాణం, విశ్వకర్మ జయంతి, విశ్వకర్మ యజ్ఞమహోత్సవం పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మున్సిపల్ ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా పాతబజార్ హనుమాన్ దేవాలయం నుంచి విశ్వకర్మ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మిడ్జిల్: తుల్జనాయక్ తండాకు చెందిన గోపీనాయక్ ఆదివారం మృతి చెందడంతో టీపీసీసీ కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణ సాయం కింద బాధితకుటుంబానికి రూ.ఐదువేలను అందించారని కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్ తెలిపారు. అలాగే స్థానిక బీఆర్ఎస్ నాయకుడు సీతారామ్ నాయక్ రూ.2,500 అందజేశారు. శ్రీనివాస్‌గౌడ్, హరిలాల్, వినోద్ ఉన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలోని బీసీకాలనీకి చెందిన తెలుగు సత్యన్న అనారోగ్యానికి గురై మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలను పంపడంతో వాటిని నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. బాలరాజు, బుడ్డన్న, తిరుపతయ్య, జానకిరాములు, కుమ్మరి శ్రీను, అంజనేయులు, ఆనందం తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరిన యువకులు

అడ్డాకుల: కందూర్‌లో వివిధ పార్టీలకు చెందిన యువకులు ఆదివారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మహేందర్ యాదవ్, రాకేష్ యాదవ్, చంద్రశేఖర్, రజినీకాంత్, శివయాదవ్, రాఘవేందర్, నవీన్ తదితరులు ఉన్నారు.

బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

పాలమూరు: మహబూబ్‌నగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ ఆదివారం హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఇప్పటికే ఏపీ జితేందర్‌రెడ్డి సైతం దరఖాస్తు చేసుకున్న విషయం విదితమే.

గరుకుస్తంభం ప్రతిష్ఠ

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి ఆలయ ప్రాంగణంలోని గోశాల వద్ద ఆదివారం గరుకు స్తంభం ప్రతిష్ఠించారు. ఆలయ పూజారులు ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు చేశారు. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన దాతలు కిషోర్‌కుమార్, లావణ్య దంపతులతో పూజలు చేయించారు. గోవుల ప్రయోజనం దృష్ట్యా కార్యక్రమం చేపట్టినట్లు పూజారి వెంకటేశ్వరచార్యులు తెలిపారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని ఆదివారం 231వ రోజు రిలేదీక్షలు కొనసాగాయి. సాధనసమితి కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన ఉట్ల వేడుక

జడ్చర్ల టౌన్: కావేరమ్మపేట యాదవసంఘం ఆధ్వర్యంలో చావిడి వద్ద ఆదివారం రాత్రి ఉట్ల వేడుక నిర్వహించారు. చిన్నికృష్ణుడు అనే యువకుడు ఉట్టి కొట్టడంతో సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. శేఖర్‌యాదవ్, రమేష్, నర్సింహ, గోపాల్, రాంచంద్రయ్య, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి


బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడే బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ యువత విభాగం ఆధ్వర్యంలో మాచారం శివారులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల సమయంలో డబ్బులు వెదజల్లి గెలిచేందుకు విపక్ష నేతలు ప్రయత్నిస్తారని, ఓట్లను కొనుగోలు చేసి గెలిచిన తరువాత ఆ డబ్బును సంపాదించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తారని, అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోరని అన్నారు. అలాంటి పార్టీలు, నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ అన్నిరంగాలను అభివృద్ధి పరిచేందుకు కృషి చేశారని కొనియాడారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తు బాగుపడుతుందని, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషిచేస్తోందని వివరించారు. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఉదండాపూర్ రిజర్వాయర్‌ను, టన్నెల్‌ను పరిశీలించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

బాదేపల్లి పాతబజార్‌కు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరుతున్న వారికి సరైన ప్రాధాన్యత ఇస్తామన్నారు. గెలుపుకోసం ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్న ధీమాను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉదండాపూర్, ఖానాపూర్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపించుకుంటాం


మాట్లాడుతున్న నాయకులు

నవాబుపేట: కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు జడ్చర్లలో పూర్వ వైభవం రానుందని పేర్కొన్నారు. సమావేశంలో పీసీసీ అధికారప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ ప్రధానకార్యదర్శి బంగ్లారవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాసుయాదవ్, రాజేష్, రమేష్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, శ్రీహరి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం ప్రారంభం

జెడ్పీసెంటర్(మహబూబ్ నగర్): మోచి కులస్తులకు ఎస్సీ ధ్రువపత్రాలు వచ్చేలా తనవంతుగా కృషి చేస్తానని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం బండమీదిపల్లిలో మోచి సంఘం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అభివృద్ధి కోసం మరో రూ. 20 లక్షలు అందజేస్తానని అన్నారు. త్వరలో బైపాస్ రోడ్డు వస్తుందని ఈ ప్రాంతం ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాణిక్యప్ప, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, వనగండిపాండు, లక్ష్మీదేవి, యాదగిరిగౌడ్, లింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'పాలమూరు'తో వలసలు దూరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపేట నియోజకవర్గంలో వలసలు దూరం కానున్నాయని పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఏ ఊరుచూసినా ముంబయి, పూణే ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారే కనిపించేవారని అన్నారు. తెలంగాణ వచ్చాక వలసలు తగ్గుముఖం పట్టాయన్నారు. కరోనా సమయంలో కూడా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు దగ్గరకు వెళ్లి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్‌దే అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, బచ్చిరెడ్డి, రవికిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్యయాదవ్, భీంరెడ్డి, మోదీపూర్‌రవి, మల్లయ్యయాదవ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది నాటికి హేమసముద్రం కళకళ

హన్వాడ: వచ్చే ఏడాది సరిగ్గా ఇదే రోజు వచ్చే సరికి ఇబ్రహీంబాద్ హేమసముద్రం చెరువు కృష్ణా జలాలతో కళకళలాడుతుందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఇబ్రహీంబాద్, పుల్పోనిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ఈనెల16న పాలమూరు–రంగారెడ్డిని ప్రారంభిస్తారని మహాఘట్టాన్ని తిలకించేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నెలాఖరు వరకు హన్వాడలో జూనియర్ కళాశాల ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ బాల్‌రాజు, మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

మంత్రికి చెక్కు అందజేత

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రాబోయే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని మాజీ జెడ్పీటీసీ నరేందర్ ఆకాంక్షించారు. ఈమేరకు ఆదివారం ఎన్నికల ఖర్చుల కోసం రూ.1,11,111 చెక్కును అందించి అభిమానాన్ని చాటుకున్నారు.

ఏకాభిప్రాయానికి వచ్చినట్టేనా..?

దేవరకద్ర / దేవరకద్ర రూరల్: నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తూ చేసుకున్న నలుగురు అభ్యర్థులు తేనేటి విందు పేరిట కలుసుకోవడం రాజకీయంగా చర్చనీయంశంగా మారింది. ఎవరికి వారే ఈసారి టికెట్ తమకే వస్తుందని ఇప్పటికే గట్టిగా ప్రచారం చేసుకుంటున్న నాయకులు ఇలా కలుసుకోవడం కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం రెకేత్తించింది. వివరాల్లోకి వెళితే.. నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నలుగురు అభ్యర్థుల్లో ఒకరైనా కె. అరవింద్‌కుమార్ రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. కార్యక్రమంలో టికెట్ ఆశిస్తున్న మధుసూధన్ రెడ్డి, కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, కొండా ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా వారంతా ఈ విందు ద్వారా రాజీకి వచ్చినట్లు తెలుస్తోంది. టికెట్ ఎవరికి దక్కినా కలిసికట్టుగా విజయం కోసం పనిచేయాలన్న ఏకాభిప్రాయానికి వచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

పోచమ్మ బోనాలు

గండీడ్: వెన్నాచేడ్‌లో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు సామూహికంగా బోనాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు పెట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.

బాలానగర్: ఉడిత్యాలలో ఆదివారం కోట మైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ


మహమ్మదాబాద్‌లో..


జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


పర్థిపురంలో..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): 'భూమి కోసం భుక్తి కోసం నా పోరాటం అని చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ' అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్థంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న గ్రీన్ బెల్టులో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రికి రాష్ట్ర రజక సంఘాల ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ గజమాల వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఏ ఒక్క కులం కోసమో, వర్గం కోసమో పోరాటం చేయలేదని, పీడిత, పేద వర్గాల కోసం పోరాడిన ధీరవనిత అన్నారు. త్వరలోనే గ్రీన్‌బెల్ట్ లో సేవాలాల్ మహారాజ్, భగీరథ మహర్షి విగ్రహాలను కూడా ఏర్పాటు చేస్తామని వివరించారు. జిల్లాలోని రజకుల కోసం రూ.కోటితో అధునాతన వాషింగ్ మిషన్లను, డ్రైయర్లను ఏర్పాటు చేశామని, అవసరమైతే మరో నాలుగైదు యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే 30 మంది రజకులకు, 25 మంది నాయీ బ్రాహ్మణులకు, 135 మంది చర్మకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చామన్నారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మను కొనియాడారు. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

నవాబుపేట: మండల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

రాజాపూర్: మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, రజకసంఘం అధ్యక్షుడు శంకర్ రాజాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అడ్డాకుల: కందూర్, అడ్డాకుల గ్రామాల్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్థంతి నిర్వహించారు. కందూర్ సర్పంచ్ శ్రీకాంత్, యాదవ సంఘం మండలాధ్యక్షుడు భీమన్నయాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండలంలో రజకసంఘం అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు రాజేశ్వర్, ఎంపీటీసీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ రామకృష్ణ, ముడా డైరెక్టర్ సాయిలు, కోఆప్షన్ సభ్యుడు జాకీర్, నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: మండలకేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐలమ్మకు ఘనంగా నివాళి అర్పించారు. రజకసంఘం జాతీయ నాయకుడు నడిమింటి శ్రీనివాస్, రజక రిజర్వేషన్ సమితి జాతీయ కన్వీనర్ నర్సింహులు, ప్రజాసంఘాల నాయకులు కృష్ణయాదవ్, శేఖర్ యాదవ్, శివప్రసాద్, కృష్ణయ్య, యాదయ్య, నాగరాజులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ పోరాటం వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు, సీనియర్ నాయకులు కిల్లెగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్థంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా నాయకులు రాజ్‌కుమార్, వరద గాలెన్న, కావలి కేశవులు, ఆదివిష్ణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండలం పర్థిపురం చాకలి ఐలమ్మ వర్థంతి నిర్వహలించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోటరాము, బైని బాల్‌రాజు, జయకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సీపీఎం నాయకులు సమావేశమయ్యారు. మండల కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి రాములు ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. చాకలి ఐలమ్మ వర్థంతిని పురస్కరించుకుని ఆమే పేదల పక్షాన చేసిన పోరాటాలను వివరించారు. నాయకులు రాములు, రేఖమయ్య, గోపాల్, రాములు, శంకర్, చిన్నయ్య, అంజయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మండలకేంద్రంలో ఐలమ్మకు వివిధపార్టీల నాయకులు నివాళి అర్పించారు.


అడ్డాకులలో..


భూత్పూర్ చౌరస్తాలో..


జడ్చర్లలో..

ప్రతిపక్షాలది రాద్ధాంతం


బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల: జిల్లా కరువును తీర్చడానికి సీఎం కేసీఆర్ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయిస్తూ కొత్తగా పాలమూరు, రంగారెడ్డిని పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తానంటే ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మూసాపేట మండలం నిజాలాపూర్ వద్ద పెద్దవాగులో అలుగు పారుతున్న చెక్ డ్యాంను ఆదివారం ఆయన పరిశీలించారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీల్లో ఉండేవారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. పాలమూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. సాగునీరు తెచ్చి పాలమూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటుంటే ప్రతిపక్షాలు కృతజ్ఞతలు తెలపాల్సింది పోయి విమర్శలకు దిగడాన్ని ఆయన తప్పుపట్టారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ దృష్టిలో పడే విధంగా ఎన్నికలప్పుడు నిజాలాపూర్‌లో ఓట్లన్నీ కారు గుర్తుకే వేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ మదీనా జమీర్, కొండయ్య, శివరాములు, మల్లయ్య, నర్సిములు, భీమయ్య, గొల్ల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

భూత్పూర్ : అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి నివాసంలో పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేసిన మంత్రి


చెక్కులు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

అడ్డాకుల: మహ్మదుస్సేన్‌పల్లికి చెందిన ఐదు మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. వనపర్తిలో కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ నిర్మల తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన 25 మంది గృహలక్ష్మి పథకానికి ఎంపికైనట్లు వివరించారు. త్వరలోనే మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

మల్లెబోయిన్‌పల్లిలో నాయకుల పర్యటన


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

జడ్చర్ల టౌన్: మండలంలోని మల్లెబోయిన్‌పల్లిలో ఆదివారం బీజేపీ ఎస్సీమోర్చానాయకులు పర్యటించారు. మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగళి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. కేంద్ర పథకాలను వివరించే కరపత్రాలను అందజేశారు. దళితవాడలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. శేఖర్, రాజు, వెంకటేశ్, బాలకృష్ణ, ఆంజనేయులు, శివకుమార్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషిచేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): యాదవులు తమ పిల్లలను బాగా చదివించేందుకు కృషి చేయాలని సంఘం రాష్ట్ర నాయకుడు రవిప్రకాష్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. ఉపకులాల వారీగా విడిపోకుండా ఐక్యమత్యంగా ఉండి హక్కులను సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో యాదవుల విద్యావంతుల వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జుర్రు నారాయణయాదవ్‌ను ఎన్నుకున్నారు. కోట్ల శివకుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు అంజన్న యాదవ్, ప్రధానకార్యదర్శి భరత్‌కుమార్ నాయకులు బాలుయాదవ్, వెంకట్‌స్వామి పాల్గొన్నారు.



పేట స్టేషన్‌లో ఏర్పాట్లు



నవాబుపేట: మండల పోలీస్‌స్టేషన్‌ను సోమవారం మల్టీజోన్ ఐజీ షానవాజ్ ఖాసిం తనిఖీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌ను రంగులు, వివిధ రకాల ఏర్పాట్లతో సిద్ధం చేశారు. రూరల్ సీఐ స్వామి, నవాబుపేట ఎస్ఐ పురుషోత్తం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

గండేడ్‌ను వికారాబాద్‌లో కలపాలి

గండేడ్: మండలాన్ని తిరిగి వికారాబాద్ జిల్లాలో కలపాలని గండేడ్ జేఏసీ పేర్కొంది. ఆదివారం మండల కేంద్రంలో సాధన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో గండేడ్ మండలాన్ని కలిపే వరకు ఉద్యమించాలని తీర్మానించారు. జోగుళాంబ జోన్‌లో గండేడ్ మండలాన్ని కలపడం వల్ల యువత ఉపాధి కోల్పోయిందన్నారు. చార్మినార్ జోన్‌లో ఉంటే ఉద్యోగాల సంఖ్య ఎక్కువగా ఉండేదని దాని వల్ల మండలంలో చాలా మందికి ఉద్యోగాలు వచ్చేవని పేర్కొన్నారు. మండలం విద్య, ఉద్యోగ, రాజకీయ పరంగా వెనుకబడిందన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాలో ఉన్నపుడు గండేడ్ మండలం అన్ని రంగాల్లో ముందుండేదని ఇపుడు జిల్లా మారిన తర్వాత అన్ని అవకాశాలు కోల్పోయి ఇక్కడివారు నష్టపోతున్నారని అన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గండేడ్‌ను వికారాబాద్‌లో కలిపాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ జంగాళ్ల వెంకటయ్య, బోడి వెంకటయ్య, అంజిలయ్య, రఘు, నరేందర్, వెంకట్, సిరాజ్ పాల్గొన్నారు.

షూటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవాబుపేట: తెలంగాణ సంప్రదాయాలకు ప్రాణం పోసింది కేసీఆర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కొల్లూర్‌లో కమెడియన్ రాకింగ్ రాకేష్ దర్శకత్వంలో నిర్మిస్తున్న గ్రామీణ చిత్రం షూటింగ్‌ను పూజలు చేసి ప్రారంభించారు. రాకేష్ తదితరులను అభినందించారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

భూత్పూర్: యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మురళీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా దొరకడం లేదన్న అనుమానాలు పెట్టుకోవద్దని, ఆగ్రో రైతు సేవా కేంద్రాలల్లో, సొసైటీల్లో సరిపడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

బాధ్యతల స్వీకరణ

మిడ్జిల్: మండలకేంద్రంలో ఎస్ఐగా శివ నాగేశ్వర్‌నాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని పేర్కొన్నారు. కాగా ఇక్కడి నుంచి వెళ్లిన ఎస్ఐ రామ్‌లాల్‌నాయక్‌కు నాయకులు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, నాయకులు తదితరులు ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com